జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 30 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్టాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ,కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సిఐలు కరుణాకర్, చిట్టిబాబు,పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను
# తూ.చ. తప్పకుండా పాటించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో

మిగతా 2 లో...



## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు అభ్యర్థులకు బలమవుతాయి

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచి లోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో...

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మిగతా 2 లో...

## ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి..
- జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలకు 2 కోట్లు మంజూరు చేసిన ఈనాడు సంస్థకు ధన్యవాదాలు.
- ఏదులాపురం మున్సిపాలిటీలో ఈనాడు ద్వారా నిర్మిస్తున్న జలగం నగర్ జెడ్పీ హెచ్. ఎస్. పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి...




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదర్శంగా

మిగతా 2 లో...

## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి...)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి అని అన్నారు.గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ







**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.తొమ్మిదవ రోజు సోమవారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయాల్లో అట్టహాసంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు.ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ,పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు.ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట పాటలతో సందడి చేసారు.ఈ వేడుకల్లో డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు,స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి.నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా,ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థలు రెండు విడతలలో, గ్రామ పంచాయతీ 3 విడుతలలో ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.183 గ్రామాలకు మొదటి దశలో, 196 గ్రామాలకు రెండవ దశలో, 192 గ్రామాలకు మూడో దశలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. 10 మండలాల చొప్పున రెండు దశలలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎంసిసి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంసిసి నిబంధనల పక్కాగా అమలు కావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించాలని అన్నారు.ప్రతి మండలం పరిధిలో ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు సందర్శించి అవసరమైన వసతులు ఉన్నాయో లేదో రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ రిపోర్ట్లు సకాలంలో అందేలా మండల స్థాయిలో పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో 6 డి.ఆర్.సి.లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత నామినేషన్, ఉప సంహరణ, స్క్రూటిని, గుర్తుల కేటాయింపు సరిగ్గా జరిగేలా ఎంపీడీవో మండలంలో బాధ్యతలు స్వీకరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,పోలింగ్ రోజు చేయాల్సిన విధులను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క రీ-పోల్ జరగడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు హాజరుకాని సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ మండల అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి పరిశీలించాలని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచి చెక్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇక నుంచి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు .ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివో లు, ఎన్నికల విభాగం,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల....

(మొదటి పేజీ తరువాయి...)

జలగం నగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయ నిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఈనాడు పత్రిక స్టేట్ బ్యూరో ఎం.ఎల్. నర్సింహారెడ్డి లతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనీవినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ప్రాణాల కాపాడు కున్నామని అన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలో మునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు. జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారం కోసం తాపత్రయ పడకుండా విలువలతో ఈనాడు సంస్థ పని చేస్తున్నదని, విపత్తుల సమయంలో దేశ



వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు. రామోజీరావు ఆలోచనల మేరకు ఈనాడు సంస్థను నడుపుతున్న సభ్యులకు మంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రజల హృదయాలలో ఈనాడు పేపర్ కు, రాత్రి 9.00 గంటల ఈటివి న్యూస్ చిరస్థాయిగా నిలిచిపోయిందని, నమ్మకానికి మారు పేరుగా ఈనాడు సంస్థ పని చేస్తున్నదని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో జర్నలిజానికి బెంచ్ మార్క్ గా ఈనాడు సంస్థ పేరు సాధించిందని అన్నారు. పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ. వరదలతో దెబ్బతిన్న పాఠశాలను రెండు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ఈనాడు సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ తరపున ఈనాడు సంస్థకు సంపూర్ణ మద్దతు అందిస్తామని ఎంపీ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.గత సంవత్సరం వచ్చిన అనూహ్యమైన వరదల కారణంగా పాఠశాల దెబ్బతిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఈనాడు యాజమాన్యం 2 కోట్ల రూపాయలతో పునః నిర్మించేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. మంత్రి సూచనల మేరకు ఈనాడు యాజమాన్యానికి స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించామని, జలగం నగర్, నాయుడుపేట, పెద్ద తండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఈ పాఠశాల చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈనాడు సంస్థ నిర్మించే పాఠశాలతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ కు సూచించారు. స్థానిక మున్సిపల్ కమీషనర్, హెడ్ మాస్టర్ పాఠశాల నిర్మాణం త్వరగా జరిగేలా ఈనాడు యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని అన్నారు. పాఠశాల నిర్మాణంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్, సానిటేషన్ పైప్ లైన్ మొదలగు సంపూర్ణ వసతుల సౌకర్యం కోసం కూడా ఈనాడు యాజమాన్యం సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, ఈనాడు ప్రతినిధులు, హెడ్ మాస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి నిరుపేద విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరవాసి అంగవికలాంగుడైన భావసింగ్ మాకుటుంబం చాలా పేద కుటుంబం, నా కూతురు మనీషారా ఖమ్మం ఎ స్. ఆ ర్. పాఠశాలలో 10 వ తరగతి చదువు చున్నది.స్కూలుఫీజు కారకు ఆర్థిక సహయం చేయవల్సినదిగా లయన్స్ క్లవ అధ్యక్షుల ని కోరిన వెంటనే లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టరు జేకె. జగదీష్ బాబు వైరా రోడ్డులోని ఉషోదయ హాస్పిటల్ ప్రాగణంలో మనీషా కి రూ. 7,000- లు స్కూలు ఫీజు నిమిత్తం ఆర్థిక సహయం చేయుట జరిగినది. క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ నిరుపేద లక సహయం చేయటంలో లయన్స్ క్లబ్ ఖమ్మం ఎప్పుడు ముందకులో వుంటదని తెలిరు దురచినారు. ఈ కార్యక్రమములో అధ్యక్షుల తో కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు,లయన్ కోలిక్రితుళ్ళ విశ్వేశ్వరరావు లు పాల్గోనివారు.



# తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ 2వ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల కరపత్రాల ఆవిష్కరణ
- ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్29 ప్రజా జ్యోతి:** అక్టోబర్ 11న తల్లాడ మండల కేంద్రంలో జరగబోయే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొక్క కార్మికుడికి 18 నెలల వేతనం రూ.2 వేల రూపాయల చొప్పున ఒక్కక్కరికి 36000 వేల రూపాయలు కోత పెట్టి ఇచ్చే వేతనాలు, బిల్లులు 10 నెలలు, 12 నెలలు పెండింగ్ పెట్టి వంట కార్మికులను అప్పుల పాలు చేస్తూ వారి యొక్క శ్రమను దోచుకుంటున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 20నెలలు అయింది. అయినా వారి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మికులకు ఈ.యస్.ఐ, పి.యఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పిల్లలకు ఇచ్చే మెనూ పెంచాలి. ఒక్కక్క విద్యార్థికి కనీసం 25 రూ॥లు ఇవ్వాలి. వీటితో పాటు నిత్యావసర సరుకులు వంట గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలి. కార్మికులకు మెరుగైన సౌకర్యాల కోసం మద్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందనీ. భవిష్యత్తు లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాలు నిర్వహించేందుకు భవిశ్యత్ పోరాటాలే లక్ష్యంగా ఈ మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ మహాసభలకు మన ప్రియతమ నేత కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరవుతారని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కూసుమంచి మండలం అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణ కుమారి, నాయకులు లావణ్య, నందిని పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఉమ్మినేని కృష్ణ

- సానుకూలంగా స్పందించిన అనుదీప్ దురిశెట్టి



**బోనకల్,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి ):** మండలంలో నెలకొన్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఉమ్మినేని కృష్ణ శుక్రవారం కలిసి వినతిపత్రం ద్వారా వివరించారు.వెంటనే స్పందిస్తు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ శ్రద్ధ చూపారు.... సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కుల వివక్షతను అంతమొందించేందుకు పనిచేయాలి

**దేశంలో మనువాదాన్ని తిప్పి కొట్టాలి**
**రిజర్వేషన్లను పరిరక్షించాలి**
**ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అమలు చేయాలి**
**సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి దోహదపడాలి**
**సమ సమాజ స్థాపనే కెవిపిఎస్ లక్ష్యం**
**పల్లెల్లో విస్తృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి**
**కెవిపిఎస్ మండల మహాసభలో నందిపాటి మనోహర్**

**బోనకల్, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):** దేశంలో పేట్రేకపోతున్న మనువాదాన్ని కెవిపిఎస్ ఉద్యమాలతో తిప్పికొట్టి,సమసమాజ స్థాపనే లక్ష్యంగా కేవీపీఎస్ పనిచేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు,మండల పరిధిలోని జానకిపురం తేజ ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ నాలుగో మండల మహాసభ సోమవారం నిర్వహించారు,ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ పల్లెల్లో కుల వివక్షతను అంతమొందించేందుకు కెవిపిఎస్ కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు దేశవ్యాప్తంగా అమలవుతున్న రిజర్వేషన్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అంతేకాకుండా సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపి సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు,ప్రతి ఒక్కరూ కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిత్యం కెవిపిఎస్ కార్యకర్తలు పని చేయాలన్నారు,అంతేకాకుండా పల్లెల్లో గ్రామ సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి కెవిపిఎస్ నిర్మాణం బలోపేతం చేయాలన్నారు,అదే విధంగా అక్టోబర్ 2నుంచి 8వ తేది వరకు 28వ కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలన్నారు అదేవిధంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు,తొలుత కెవిపిఎస్ ఆధ్వర్యంలో తేజ ఫంక్షన్ హాల్ నుంచి జానకిపురం ప్రధాన సెంటర్ వరకు కెవిపిఎస్ ర్యాలీగా బయలుదేరి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు,అనంతరం నూతన కెవిపిఎస్ మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా రామాపురం గ్రామానికి చెందిన గార్లపాటి రమేష్,మండల కార్యదర్శిగా తూటికుంట్ల గ్రామానికి చెందిన నోముల పుల్లయ్యను వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ రైతు సంఘం నాయకులు కిలారి సురేష్ చింతలచెరువు కోటేశ్వరావు,బానోతు నరేష్,తాళ్లూరి బాబు,ఉప్పెర శీను,మంద సత్యానందం,ఆయా గ్రామాల కెవిపిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు.మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి శ్రీనివాస రెడ్డి పండుగ సందర్భంగా ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ లో మాసోత్సవాల్లో బతుకమ్మ వేడుకలు

- హాజరైన సూపర్వైజర్ సత్యావతి..



**తల్లాడ,cసెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో పోషమాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది ఆటలు ఆడారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ ఆకుకూరలు అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు సరైన ఆహారం తీసుకుని రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ మంచి జరగాలి

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ పెద్దమ్మతల్లి, పాల్వంచ జగన్నాథపురం ఆలయాల్లో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్ పరిసరాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదు

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తొమ్మిదో రోజు బతుకమ్మ,సద్దుల బతుకమ్మ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలవడ్డులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ను కమిషనర్ సోమవారం సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.బతుకమ్మ ఘాట్ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,అంతరాయాలు లేకుండా సజావుగా కార్యక్రమం కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు మరియు శానిటేషన్ సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ కి ఆదేశాలు ఇచ్చారు. అలాగే, ఘాట్ పరిసరాల్లో శుభ్రత,లైట్లు ఏర్పాటు,భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.



# సమాజ సేవలో అగ్రగామి ఈనాడు

- మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి.
- జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన.
- రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మాణం.





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ :జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి సోమవారం లెక్చరర్స్ కాలనీలో శంకుస్థాపన జరిగింది. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయ నిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కొత్త భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, రూరల్ తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్,ఈనాడు యాజమాన్యం,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈనాడు కేవలం పత్రిక మాత్రమే కాదని, సమాజానికి అండగా నిలిచే శక్తిగా నిలుస్తోందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత అని గుర్తుచేశారు. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం వారి సేవా తపనకు నిదర్శనమని కొనియాడారు.ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని, అయితే ప్రభుత్వంతో పాటు సమాజం నుండి కూడా ఇలాంటి సేవా దృక్పథం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని, సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. భూకంపం, వరద, అగ్నిప్రమాదం వంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సహాయనిధి ద్వారా వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల ఉన్న నిజమైన కట్టుబాటు అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బండారు నరసింహారావు ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలే మా బలం అని బండారు నరసింహారావు తెలియజేశారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అడిషనల్ డీసీపీ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.రామానుజం సోమవారం రాత్రి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

## జర్నలిస్టుల ప్రధాన సమస్యలైనా ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయింపులపై దశల వారీగా పోరాటానికి సిద్ధం మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవీ, అరుణ్





**మధిర ప్రజాజ్యోతి** మధిర నియోజకవర్గ కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి నేటికి ఎలాంటి సహకారం గాని భరోసా గాని లేని పరిస్థితి ఉన్న దశలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎన్నార్ఐ సహకారంతో 10 లక్షల ప్రమాద బీమా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా జర్నలిస్టు సంక్షేమానికి మధిర ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి.వి, అరుణ్ పేర్కొన్నారు. సోమవారం మధిర మున్సిపాలిటీలోని భరత్ విద్యానికేతన్ రోడ్లో సీనియర్ జర్నలిస్టు ఐలూరి నర్సిరెడ్డి నివాసంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి మధిర ప్రెస్ క్లబ్ కట్టుబడి పని చేస్తుందని జర్నలిస్టుల ప్రధాన సమస్యలైనా ఇల్లు ఇళ్ల స్థలాలు సాధనే లక్ష్యంగా దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇల్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని జర్నలిస్టులు ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వంగూరు గోపి, లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉప కోశాధికారి శ్రీధర్ సహాయ కార్యదర్శిలు చల్ల నరసింహారెడ్డి,వాసు, సుధీర్, బాణాల రామకృష్ణ, చారు గుండ్ల నరసింహమూర్తి, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయ్, మోహన్ రావు, వేల్పుల పవన్, కాశి బోయిన అయ్యప్ప ప్రభాకర్, కృష్ణ, విజయ భాస్కర్, సుందర్ రావు, జయశీలుడు, క్రిస్టఫర్, మిరియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఈరోజు శీలం నారాయణ రెడ్డి గారి మనవరాలు అక్షిత రెడ్డి, రక్షిత రెడ్డి పుష్పాలంకరణ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, మధిర బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు పల్లెపోతుల వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు,మధిర మున్సిపాలిటీ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొఠారి రాఘవ రావు, అయ్యవారిగూడెం సొసైటీ చైర్మన్ అనుములు సాంబశివరావు, కర్నాటి శ్రీను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు, శ్రీనివాస్ రెడ్డి, గద్దల స్వామి, ముఖ్య నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ కార్యక్రమాన్ని ఖానాపురం మహిళా సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఎం దేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ అంజని , డాక్టర్ భావన లు పాల్గొని మాట్లాడారు . బతుకమ్మను తొమ్మిది రోజులు ఆటపాటలతో నిర్వహిస్తారు . మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ , రెండవ రోజు అటుకుల బతుకమ్మ ,మూడవ రోజు ముద్దపప్పు బతకమ్మ , నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ , 5వ రోజు అట్ల బతుకమ్మ , 6వ రోజు అలిగిన బతుకమ్మ , ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ , 8వ రోజు వెన్నెముద్దల బతుకమ్మ , 9వ రోజు సద్దుల బతుకమ్మను మహిళలు అన్ని రకాల పూలలో పేర్చి అలంకరించి జరుపుకున్నారు . అలాగ మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు .ఈ కార్యక్రమంలో సఖి అడ్మిన్ అరుణ , హ్యూమన్ రైట్స్ స్టేట్ అధ్యక్షులు మంచు కిరణ్ , వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సత్యవతి , భూక్య మణి ,ఇనపనూరి నాగలక్ష్మి , కామన అనంతలక్ష్మి , తిప్పర్తి రమ్య ,కటకం వెంకటలక్ష్మి ,రమాదేవి ,కిరణ్మయి మండల్ భవాని ,కటకం మానస , బి కోటేశ్వరి ,మానస తదితరులు పాల్గొన్నారు .

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.

- ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయాదుందుభి మోగిస్తుందని ఆయన ఒక ప్రకటన తెలియజేశారు గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కార్యకర్తల రెక్కల కష్టమేనని గుర్తుచేసారు. ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి ప్రచార బాధ్యత కూడా కార్యకర్తల భుజాలమీద ఉందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం చేసే సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజల్లో వివరిస్తూ గత ఎన్నికల్లో కంటే రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు పనిచేసి ఎంపిటీసీ, పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీలతో తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు